విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 22, ఏప్రిల్ 2024

ఎన్‌డీఏ కూటమితో అభివృద్ధి శూన్యం

- కేంద్ర ప్రభుత్వ నిధులను పక్కదోవ పట్టించారు..
- ఇండియా కూటమితో అన్ని వర్గాలకు న్యాయం
- సీపీఐ అనంతపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి సి.జాఫర్

ఓటు అభ్యర్థిస్తున్న సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి జాఫర్

విశాలాంధ్ర అనంతపురం వైద్యం ... గత ప్రభుత్వ కాలంలో ఎన్‌డిఏ కూటమి వల్ల ఏ మాత్రం అభివృద్ధి జరగలేదని ఇండియా కూటమి సిపిఐ అనంతపురం అర్బన్ అభ్యర్థి జాఫర్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలో సీపీఐ ఎన్నికల ప్రచార జోరు పుంచుకుంది. అనంతపూర్ పట్టణంలోని వ్యాపారులను, ప్రజలను కలుస్తూ కంకి కొడవలి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గతంలో కూడా తెలుగుదేశం, జనసేన, బిజెపి పోటీ చేసి అధికారంలో వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రత్యేక హెూదా అనే ఊసే లేకుండా ప్రజల్ని మోసం చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు పంపిస్తుంటే అప్పటి తెలుగుదేశం పార్టీ నిధులను పక్కదోవ పట్టించారన్నారు. ఎన్నికల సమయంలో కేంద్ర ప్రభుత్వం, తెలుగుదేశం ప్రభుత్వానికి పొత్తు కుదరక ఒకరికి ఒకరు నిందలు వేసుకుంటూ ప్రజలను మభ్యపెట్టారన్నారు. కర్ణాటక, తెలంగాణ ప్రజలు బిజెపి పొత్తుల ప్రభుత్వానికి తమ ఓటు ద్వారా బుద్ధి చెప్పారన్నారు. దేశంలో అభివృద్ధి జరగాలంటే ఇండియా కూటమితోనే అభివృద్ధి సాధ్యమవుతుందని వారు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి, ఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రాజారెడ్డి, నగర కార్యదర్శి శ్రీరాములు,, జిల్లా సహాయ కార్యవర్గ సభ్యులు సంతోష్ కుమార్,లింగమయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే
రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ

- ఉరవకొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుసూదన్ రెడ్డి

విశాలాంధ్ర-ఉరవకొండ : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ జరుగుతుందని ఉరవకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఆదివారం విడపన కల్లు మండలం పోలికి, చాబాల గ్రామాల్లో సీపీఐ, సీపీఎం పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మధుసూదన్ రెడ్డి మాట్లా డుతూ ప్రత్యేక హెూదా సాధించాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమని అన్నారు. ఉపాధి కూలీలకు కూలీ రేట్లు పెంచుతామని, ప్రతి ఎకరాకు సాగునీటిని అందిస్తుం దన్నారు. గ్రామాల్లో అభివృద్ధితో పాటు తాగునీటి సమస్యలను కూడా పరిష్కరిస్తా మన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంత్ వర్మ, ఓబులేసు, పోసా రాము, సీపీఐ మండల కార్యదర్శి సుల్తాన్, సీపీఎం కార్యదర్శి విరుపాక్షి పాల్గొన్నారు.

పది కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక..

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ నియోజకవర్గ విడపనకల్లు మండలం పోలికి గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన వివిధ పార్టీలకు చెందిన 10 కుటుంబాలు ఉరవకొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వై.మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కష్టపడి పని చేయాలని తెలిపారు.

వైసీపీ తరపున తోపుదుర్తి
ప్రకాష్ రెడ్డికి బీ.ఫామ్ ...

విశాలాంధ్ర-రాప్తాడు : నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి వైసీపీ తరఫున బరిలో నిలిచిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి పార్టీ తరపున వైసీపీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు నవీన్ నిశ్చల్, అనంతపురం జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, వైసీపీ నాయకుడు పృథ్విరెడ్డి చేతుల మీదుగా ఆదివారం బీఫారమ్ అందజేశారు. కాగా ఈనెల 24వ తేదీన భారీ జనసందోహం మధ్యన ర్యాలీ అనంతరం రాప్తాడు తహశీల్దార్ కార్యాలయంలో నామినేషన్ వేయనున్నారు.

అధైర్య పడకండి అండగా ఉంటా..

విశాలాంధ్ర- కళ్యాణదుర్గం టౌన్: అధికార దాహం మదమెక్కి ప్రలోభాలకు తెరలేపుతున్న వైసిపి పార్టీకి తగిన గుణపాఠం చెబుదామని మాజీ మున్సి పల్ చైర్మన్ వైపి.రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన స్వగృహం లో పట్టణానికి చెందిన పూజారి నరేష్‌ను సొంతగూటికి తెచ్చుకొని పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ వాల్మీకులకు అన్ని విధాలా అండగా నిలిచిన పార్టీ తెలుగుదేశమేనని, వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి టీడీపీ కార్యకర్తలను ప్రలోభా లకు, భయభ్రాంతులకు గురిచేసి బలవంతపు చేరికలు చేర్చుకుంటు న్నారన్నారు. అధైర్య పడొద్దు.. అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కొద్ది రోజుల్లోనే ప్రజల బుద్ధి చెబుతారన్నారు.

ఎమ్మెల్యే తోపుదుర్తిని
మరోసారి ఆశీర్వదించండి...

విశాలాంధ్ర-రాప్తాడు: అభివృద్ధి, సంక్షేమంలో నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని వైసీపీ సీనియర్ నాయకుడు తోపుదుర్తి చందు సతీమణి శైలజ పిలుపునిచ్చారు. ఆది వారం చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో వైసీపీ తరపున ప్రచారం చేశారు. మాజీ సీఎం చంద్రబాబు రాష్ట్రానికి ఏమాత్రం పనికిరాడని, మాజీ మంత్రి పరిటాల సునీత కుటుంబం నియోజకవర్గ అభివృద్ధికి గత 25 ఇళ్లలో చేసింది శూన్యమన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత చరిత్రలో ఎప్పుడూలేని విధంగా పేద బడుగు, బల హీన వర్గాలు అభివృద్ధి చెందాయన్నారు. తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఎమ్మె ల్యే అయిన తర్వాత రాప్తాడు నియోజకవర్గం పూర్తి ప్రశాంతంగా ఉంద న్నారు. మళ్లీ అలాంటి పాలన రావాలంటే సీఎంగా జగన్, ఎమ్మెల్యేగా తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిని ఎంపీగా బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గోవిందరెడ్డి, కన్వీనర్ నర్సిరెడ్డి, ఎంపీపీ మజ్జిగ అంజలి, మాజీ కన్వీనర్ రామకృష్ణారెడ్డి, ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చరిత్రలో నిలిచిపోయేలా జగనన్న పాలన

- సంక్షేమ పాలన కొనసాగలంటే. ఫ్యానుకు ఓటు వేయాలి
- ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు

విశాలాంధ్ర-శింగనమల: దేశ చరిత్రలో ఎవరికీ సాధ్యంకాని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన అందించారని, ప్రజలు తనకు ఓట్లు వేసి పట్టం కట్టాలని శింగనమల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు అన్నారు. పుట్లూరు మండలం శనగలగూడూరు, తక్కళ్లపల్లి, పోతిరెడ్డిపల్లి, గాండ్లపాడు, ఎస్.తిమ్మాపురం, కొండేపల్లి గ్రామాలలో మన ఊరికి మన వీరా కార్యక్రమంలో భాగంగా వైయస్సార్ గడపగడపకు ఎన్నికల ప్రచారాన్ని పార్టీ శ్రేణులతో కలసి వీరాంజనేయులు చేపట్టారు. గ్రామాల్లోని ప్రజలు, పార్టీ శ్రేణులు శాలువాలతో సత్కరించి, పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. మహిళలను, వృద్ధులను పలకరిస్తూ, జగనన్న పాలన ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలతో, పింఛన్లులతో సంతోషంగా ఉన్నామని చెప్పారు. ఇంటింటికీ వెళ్లి "ఫ్యాన్"గుర్తుకు ఓటు వేసి మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థిస్తూ కరపత్రాలు అందజేశారు. అనంతరం వీరాంజనేయులు మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాల ఊసే లేకుండా ప్రజలను అన్ని విధాలా మోసం చేసారని తెలియజేశారు. జగనన్న పాలనలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంతో ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారన్నారు. నేరుగా జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కొనే దమ్ము లేక చంద్రబాబు నాయుడు వివిధ పార్టీలతో పొత్తు పెట్టుకున్నారు. గెలుపు కోసం ఆయన ఇలా ఎన్ని పార్టీలతో కలసి వచ్చిన ఫలితం శూన్యమ న్నారు. జగనన్న ఐదేళ్లలో అందించిన ప్రజారంజక పాలనను చూసిన భయంతో టీడీపీ, జనసేన,బీజేపీ ఓటమి పొత్తులతో వస్తున్నారన్నారు. అధికారం కోసం కుట్రలు, కుతంత్రాలు పన్నుతున్న బాబుకు ప్రజలు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. "ఫ్యాన్" గుర్తుకు ఓటు వేసి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

అర్బన్ నియోజకవర్గంలో
టీడీపీ ప్రచార హెూరు...

- ఇంకో వైపు 50డివిజన్లు, 4 పంచాయతీల్లో జోరుగా ప్రచారం
- వైసీపీని మరోసారి నమ్మారంటే అధోగతే..
- బీఫామ్ అందుకున్న దగ్గుపాటి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : అనంతపురం అర్బన్ నియోజక వర్గంలో పసుపు దండు కదిలింది... ఓ వైపు అర్బన్ టీడీపీ అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ బీఫామ్ అందుకోగా ఇంకో వైపు పార్టీ శ్రేణులంతా ప్రచార పర్వంలోకి దిగారు. మొత్తం 50 డివిజన్లు, నాలుగు పంచాయతీ ల్లో ప్రచారం నిర్వహించారు. ఆదివారం ఉండవల్లిలోని చంద్రబాబు చేతుల మీదుగా దగ్గుపాటి బీఫామ్ అందుకున్నారు. విజయంతో తిరిగి రావాలని దగ్గుపాటికి చంద్రబాబు ఆశీర్వదించారు. కచ్చితంగా అర్బన్ స్థానాన్ని గెలిపించి మీకు కానుకగా ఇస్తానని దగ్గుపాటి ధీమా వ్యక్తం చేశారు. ఇక నియోజకవర్గంలో పార్టీ శ్రేణులంతా ప్రచార పర్వంలోకి దిగారు. మొత్తం డివిజన్లలో మాజీ కార్పొరేటర్లు, టిడిపి సీనియర్ నాయకులు, క్లస్టర్ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్లు, బూత్ ఇన్చార్జిలు, వివిధ విభాగాల నాయకులు ప్రచారంలోకి దిగారు. ఇంటింటా తిరుగుతూ బాబు సూపర్ సిక్స్ పథకాలపై ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు వస్తేనే రాష్ట్ర భవిష్యత్ బాగుంటుందని వివరించారు. అలాగే అనంతపురం అర్బన్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలన్నా మీ సమస్యలు పరిష్కారం కావాలన్నా దగ్గుపాటిని గెలిపించాలన్నారు. దగ్గుపాటిని గెలిస్తే డంపింగ్ యార్డు తరలింపు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ప్రతి డివిజన్ లో పార్కుల అభివృద్ధి, ఔటర్ రింగ్ రోడ్డు, పరిశ్రమల స్థాపన, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన వంటివి చేస్తారన్నారు. ప్రజల నుంచి వచ్చిన స్పందన చూస్తుంటే కచ్చితంగా ఈసారి అర్బన్‌లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు.

భార్య గొడవ పడి పుట్టింటికి పోయిందని
వ్యక్తి ఆత్మహత్య ..

విశాలాంధ్ర-డి.హీరేహాళ్ : మండల పరిధిలోని ఓబులీపురం గ్రామానికి చెం దిన చెందిన ప్రకాష్(38) ఆదివారం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసు కున్నట్లు డి.హీరేహాళ్ ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి తెలిపిన వివరాలు ప్రకాష్ అతిగా మద్యం తాగి గొడవ పడుతూ, కొడుతు న్నాడని, ఇంటికి దూరంగా ఉంటే మారతాడనే ఉద్దేశంతో భార్య మల్లమ్మ శనివారం పుట్టింటికి వెళ్లిపోయింది. అయితే ప్రకాష్ తన భార్యను ఇంటికి తీసుకు రావడానికి వెళ్లగా ఆమె రానని చెప్పడంతో, ప్రకాష్ తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో సీలింగ్ రాడ్‌కు నవారుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రకాష్ టీ బంకు పెట్టుకొని జీవనం సాగిస్తున్నాడు. భార్య మల్లమ్మ, ఒక కొడుకు, కూతురు ఉన్నారు. మృతుని భార్య మల్లమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

అర్హులైన ప్రతిఒక్కరికీ ఇంటి వద్దకే సంక్షేమం అందించాం

- ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేశాం,...
- ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

విశాలాంధ్ర-తాడిపత్రి : పట్టణంలోని విజయనగర కాలనీలో ఆదివారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఇంటింటికి ప్రచారం చేసి... ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం గ్రామ గ్రామాన పట్టణాలలోని వార్డులలో సచివాలయాలు ఏర్పాటు చేసి అర్హులైన ప్రతి వ్యక్తికి వారి ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైసీపీదే అని గర్వంగా చెబుతున్నానన్నారు. వాస్తవాలను గుర్తు ఉంచుకుని ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఓటేయాలని కోరారు. గతంలో ఏ ప్రభుత్వం చేయలేని విధంగా వాలంటీర్ల ద్వారా అవ్వ, తాతలకు, దివ్యాంగులకు, వితంతువులకు వారి ఇంటి వద్దకే పెన్షన్ పంపిణీ చేసిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయని విధంగా నాడు.. నేడు పథకం కింద ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చు విద్యార్థుల సౌకర్యార్థం భవనాలను నిర్మించారన్నారు. కావున రాబోవు ఎన్నికలలో మరి ఒక్కసారి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని నిలబెట్టడానికి ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సూర్య పాఠశాల కరస్పాండెంట్ బాబయ్య వైసిపి మహిళ జిల్లా కార్యదర్శి నూర్ షరీఫ్, మనోజ్ కాశి పాల్గొన్నారు.

ప్రజల కష్టాలు
తెలుసుకునేందుకే పల్లె నిద్ర

వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు

విశాలాంధ్ర-శింగనమల: గ్రామాల్లో ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా పరిశీలించి పరిష్కరించటం కోసమే పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు తెలిపారు. గ్రామాల్లో పల్లె నిద్ర చేయడం చాలా సంతోషకరంగా ఉందని, ప్రజల సమస్యలు తెలుసుకున్నానని, సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. మన ఊరికి మన వీరా కార్యక్రమంలో భాగంగా గడపగడపకు వైయస్సార్ ఎన్నికల ప్రచారం అనంతరం శింగనమల మండలం సోదనపల్లి గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమాన్ని వీరాంజనేయులు నిర్వహించారు.స్థానికులతో కలసి సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి వైయస్ జగనన్న చేసిన సంక్షేమం, అభివృద్ధి గురించి వివరించి, జరిగిన లబ్ధిని వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాలనీలో బస చేశారు.

In The Court Of The Senior Civil Judge Dharmavaram

I.A.No: 197/2023 in O.S.No: 4/2021

Between :

B. Chandravani and others ... petitioners / plaintiffs

And

S. Chinna Venkatesh and others ...

...Respondents / Defendants

Notice to Respondants No:21,30,32,37,and 45

R21 - Yarragunta Chenna Reddy s/o Y. Suryanarayana Reddy D.No. 5-16, Bandameedapalli village, Rapthadu Mandal.

R30- M. Parameswary w/o Lalam viswa Bharath, B4, 2nd floor Moksha Sai Apartments, Sri Krishna colony, Ashok Nagar, Kurnool.

R32- Pedda Venkatappagari Praveen Kumar S/o Babu chowdary, D.No. 3/364, Gandhi Nagar, Kotha cheruvu village and Mandal.

R37. Chinna Dabbara Venkataramudu s/o Narayana D.NO. 1/174, Sanke palli village, Mudigubba Mandal.

R45 - Yerramekala Lakshminarayanamma w/o Y. Sreenivasulu, D.No. 2/ 73-4, Sanke palli village, Mudigubba Mandal.

పైకేసులో రెస్పాండెంట్స్ అయిన మీ హాజరు నిమిత్తము 26-4-2024 వ తేదీ ఉదయం 10 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా కానీ వకీలు ద్వారా కానీ పై కోర్టులో ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వులు మేరకు)

G.NAGARAJU
ADVOCATE
DHARMAVARAM
Cell : 9985831695

టీడీపీ అభ్యర్థి పయ్యావుల కేశవ్ విస్తృత ప్రచారం

ప్రచారం నిర్వహిస్తున్న పయ్యావుల కేశవ్

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి పయ్యావుల కేశవ్ ఆదివారం వజ్రకరూరు మండలం పిసీ ప్యాపిలి, కడమల కుంట, వెంకటం పల్లి పెద్ద తండా, పందికుంట, ఎన్ ఎస్ పి తాండ తట్రకల్లు, గంజిగుంట గ్రామాల్లో రోడ్ షో ద్వారా విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి వస్తే అమలు చేసే సంక్షేమ పథకాలు గురించి కరపత్రాలు ద్వారా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీల విజేతలకు
బహుమతులు ప్రదానం

బహుమతులు అందజేస్తున్న దాతలు, ముఖ్య అతిథులు

విశాలాంధ్ర-డి.హీరేహాళ్ : మండల పరిధిలోని గొడిశెపల్లి గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా గ్రామ పెద్దల సమక్షంలో కబడ్డి పోటీలు నిర్వహించారు. ఇందులో విజేతలుగా నిలిచిన వారికి మొదటి బహుమతి రూ.15వేలు, కప్పును ప్రదానం చేశారు. రెండో బహుమతిగా రూ.10వేలు, కప్పును అందించారు. మూడో బహుమతిగా రూ.5వేలు మరియు కప్పును అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాయదుర్గం నియోజకవర్గం వైయస్‌ఆర్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథ్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాళ్ల లక్ష్మమ్మ, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ అధికారంలో ఉంటేనే మహిళలకు న్యాయం

- ఎన్నికల ప్రచారంలో పరిటాల శ్రీరామ్ సతీమణి పరిటాల జ్ఞాన

విశాలాంధ్ర- రాప్తాడు: టీడీపీ అధికారంలోకి వస్తేనే ప్రతి మహిళకు న్యాయం జరుగుతుందని.. ఇదే మాట ప్రతి చోట వినిపిస్తోందని ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ సతీమణి, మాజీ మంత్రి పరిటాల సునీత కోడలు పరిటాల జ్ఞాన అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో ఆమె తొలిసారి ఎన్నికల ప్రచార పర్వంలో భాగంగా ఆదివారం అనంతపురం రూరల్ మండలంలోని కక్కలపల్లి కాలనీ పంచాయతీ, నందమూరి నగర్ లోని నరిగమ్మ దేవస్థానంలో స్థానిక టీడీపీ శ్రేణులతో కలసి పూజలు నిర్వహించిన అనంతరం ఆమె ప్రచారం ప్రారంభించారు. కాలనీల్లో ప్రతి ఇంటికీ వెళ్లి బాబు సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా జ్ఞాన మాట్లాడుతూ ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే మేము భారీ మెజార్టీతో గెలవడం ఖాయమనిపిస్తోందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో తమకు ఎలాంటి మంచి జరగలేదని, గతంలో టీడీపీ హయాంలో ఇచ్చిన పథకాల గురించి చర్చించుకుంటున్నారన్నారు. వారంతా మే 13 కోసం ఎదురు చూస్తున్నారని.. ఈసారి కచ్చితంగా రాప్తాడులో టీడీపీ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జనసేన రాప్తాడు ఇంచార్జ్ సాకే పవన్, టీడీపీ కన్వీనర్ జింకా సూర్యనారాయణ, మాజీ ఎంపీపీ మాధవి, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా టీడీపీ ప్రచారం

విశాలాంధ్ర-యాడికి : మండల కేంద్రంలో వారం రోజులుగా మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం కొనసాగిస్తున్నారు. ప్రతి ఇంటికి వెళ్లి యాడికి అభివృద్ధి చెందాలంటే జేసీ అస్మిత్‌రెడ్డిని గెలిపించాలన్నారు. యాడికిలో ఏ సమస్య వచ్చినా మేము ముందు ఉండి పరిష్కరిస్తామని తెలియజేశారు. ఆదివారం కుంట వీధి, ఆర్యవైశ్య వీధి, మెయిన్ బజార్‌లో ఎన్నికల ప్రచారం కొనసాగించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, రాజ శేఖర్ నాయుడు, వెలిగండ్ల ఆదినారాయణ పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

కాంగ్రెస్‌ను గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా

సిడబ్ల్యూసి సభ్యుడు రఘువీరారెడ్డి వెల్లడి

ప్రచారం ర్యాలీలో మాట్లాడుతున్న రఘువీరా రెడ్డి..

విశాలాంధ్ర-గుడిబండ : గుడిబండ మండలంలోని ముత్తుకూరు, మందలపల్లి, సిసిగిరి, కొంకల్లు, ఎస్.రాయపురం గ్రామ పంచాయతీలలో ఆదివారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగరాజు ఆధ్వర్యంలో మళ్లీ మన మడకశిర పేరుతో ఎన్నికల గ్రామసభలకు సిడబ్ల్యుసి సభ్యుడు నీలకంఠాపురం రఘువీరారెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కె సుధాకర్ గెలుపుకి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా మడకశిర ఏమాత్రం అభివృద్ధి చెందలేదని హంద్రీనీవా కాల్వపనులు, రైల్వే లైన్ ప్రాజెక్ట్, పరిశ్రమల స్థాపన శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం గత పది సంవత్సరాలుగా ఒక ఇంచు అభివృద్ధిని ముందుకు తీసుకు లేకపోయినా టీడీపీ వైకాపాలను ప్రజల తుంగలో తొక్కడం ఖాయమని ఆయన పేరు కొన్నారు. తెదేపా వైకాపా ఓటమి భయం మొదలైందని అందుకోసమే మడకశిరలో కాంగ్రెస్ పార్టీ ఒక్కటే గెలిస్తే ఏం సాధిస్తారని, ప్రజలతో కల్లబొల్లి మాటలు చెబుతున్నారని, ఈ మాటలేవి ప్రజలు పట్టించు కోవడంలేదని, మడకశిరలో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే గల్లి నుండి ఢిల్లీ వరకు ఏ ప్రభుత్వం వచ్చిన మడకశిరలో ఆ ప్రభుత్వాన్ని దించి అభివృద్ధి చేసి చూపిస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరికెర సుధాకర్ మాట్లాడుతూ గతంలో రఘువీరారెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు అన్ని రకాలుగా అభివృద్ధి చేసింది తప్ప ఏ రాజకీయ పార్టీ కూడా మడకశిరను అభివృద్ధి చేసే విషయంలో ముందుకు సాగలేదని పేర్కొన్నారు. టీడీపీ నుంచి వందలాది మంది ప్రతి గ్రామంలోనూ కేవలం రఘువీరా రెడ్డి తోనే సాధ్యమైతుందని నమ్మకంతోనే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు కార్యక్రమంలో లక్ష్మీకాంత్ నరసయ్య రాజన్న, చిక్కన్న, కృష్ణమూర్తి, శివప్ప వీరేష్, పెన్న దాసప్ప, వాజీరావు స్వామి పాల్గొన్నారు.

రఘువీరా సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

విశాలాంధ్ర-రొళ్ల: మండలంలోని అలుపనపల్లి గ్రామంలో వైకాపా నుండి విశ్రాంత ఉపాధ్యాయుడు రామకృష్ణారెడ్డి,మాజీ సర్పంచ్ తిమ్మారెడ్డి పలువురు నాయకులు శనివారం పాండురంగారెడ్డి, జగన్నాథ్, కోడిరంగప్ప ఆధ్వర్యంలో వైసీపీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మాజీ మంత్రి, సీడబ్ల్యుసి సభ్యుడు నీలకంఠాపురం రఘువీరారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కె.సుధాకర్ వారికి పార్టీ కండువా వేసి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో రఘువీరారెడ్డితోనే మడకశిర నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిదన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హెూదా విభజన హామీలు అమలు చేయడంతో పాటు రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తారన్నారు. అభివృద్ధి చేసే నాయకుడు దగ్గర ఉంటే భవిష్యత్ తరాలకు మంచి స్ఫూర్తిదయాకం అవుతామని, దృఢ సంకల్పంతో కాంగ్రెస్ పార్టీలో చేరమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డాక్టర్. గౌడప్ప పాల్గొన్నారు.

టీడీపీ రెబల్ అభ్యర్థిగా గెలిచి అభివృద్ధి ఏంటో చూపిస్తా...

విశాలాంధ్ర-పుట్టపర్తి : తెలుగుదేశం పార్టీ టికెట్టు నిరాకరించడంతో అదే పార్టీ రెబల్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచి తీరుతానని వడ్డెర్ల సంఘం నాయకులు దలవాయి సిమెంట్ పోలన్న పేర్కొన్నారు. ఆదివారం పుట్టపర్తి తాసిల్దార్ కార్యాలయం సమీపంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథిగా జిల్లా వడ్డెర్ల సంఘం జిల్లాఅధ్యక్షులు జరిపిటి కృష్ణమూర్తి, రిబ్బను కట్‌చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు వడ్డెర్లను నమ్మించి మోసం చేస్తున్నాడని రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షలు మంది ఓటర్లు ఉన్న తగినన్ని సీట్లు కేటా యించక పోవడంపై మండిపడ్డారు. చివరి క్షణంలో మోసం చేశారని అందుకే స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచానని వడ్డెర్ల సత్తా చాటుతామని చెప్పారు.

నామినేషన్ అభ్యర్థులకు హెల్ప్ అండ్ డెస్క్

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం లోని నామినేషన్ కేంద్రంలో హెల్ప్ అండ్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని రిటర్నింగ్ ఆఫీసర్ వెంకట శివరామిరెడ్డి తెలిపారు. అనంతరం రిటర్నింగ్ ఆఫీసర్ శివరామిరెడ్డి మాట్లాడుతూ ఈ నామినేషన్ ప్రక్రియ ఈనెల 25వ తేదీ వరకు ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వ సెలవు రోజులలో నామినేషన్ స్వీకరించబడదని తెలిపారు. నాలుగు సెట్లు నామినేషన్లు వేయొచ్చన్నారు. ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ల అభ్యర్థులకు హెల్ప్ అండ్ డిస్క్ అనే సహాయక కేంద్రం ద్వారా నామినేషన్ వేసేందుకు గల ప్రక్రియ విషయంపై సలహాలు, సూచనలు కూడా ఇవ్వడం జరుగుతుందని, ఏవైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకునే అవకాశం కూడా కలదని తెలిపారు. ఈనెల 26న నామినేషన్ పరిశీలన, 29వ తేదీన నామినేషన్ ఉపసంహరణ మధ్యాహ్నం మూడు గంటల వరకు ఉంటుందని తెలిపారు.

ఆకట్టుకున్న 'మానస' నాట్య ప్రదర్శన

విశాలాంధ్ర-ధర్మవరం : ఇటీవల అనంతపురం జిల్లాలోని శిల్పారామం వేదికలో కార్యక్రమంలో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన మానస నృత్య కళా కేంద్రం గురువు మానస ఆధ్వర్యంలో శిష్య బృందం ప్రదర్శించిన నాట్యం అందరినీ ఆకట్టుకుంది. గురువు ఆర్. మానస మాట్లాడుతూ చిన్నతనం నుండే నా తల్లిదండ్రులు నాట్యం పట్ల ప్రోత్సహించి, నేడు రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు తేవడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని పుణ్యక్షేత్రాలలో, వివిధ జిల్లాలలో మా మానస నృత్య కళాకేంద్రం శిష్య బృందం ప్రదర్శించిన నాట్యానికి ఎన్నో అవార్డులు, ప్రశంసాపత్రాలు వచ్చాయని, భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను విస్తరింప చేయడమే తన లక్ష్యమని తెలిపారు. శిల్పారామం వేదికలో శిష్య బృందం సాయి ప్రసాద్, నిక్షిత, గీత, సాహిత్య శేఖర్, రుత్విక, మాన్విక, ధ్రువకుశ, యశ్వంత్, నందకుమార్, గౌతం, వివేక్ ప్రదర్శించిన నాట్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకర్షింపచేశాయని తెలిపారు.

28న ఎస్టీల ఆత్మీయ సమావేశం

- బీజేపీ జిల్లా అధ్యక్షులు.. జిఎం. శేఖర్

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 28న ధర్మవరంలో జరిగే ఎస్టీల ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు జి.ఎం శేఖర్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని ఎన్డీఏ ఎన్నికల కార్యాలయంలో ధర్మవరం అసెంబ్లీలోని 25 తండాల ఎస్టీ ముఖ్యమైన నాయకులతో వారు సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ధర్మవరం అసెంబ్లీ స్థానానికి 52 సంవత్సరాల తర్వాత ఒక బీసీ వ్యక్తికి బిజెపి టికెట్ కేటాయించడం గర్వించదగ్గ విషయం అని తెలిపారు. జాతీయ స్థాయిలో మంచి పరిచయాలు ఉన్న సత్య కుమారుని గెలిపిస్తే ధర్మవరం నియోజకవర్గం తప్పక అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కావున ఆత్మీయ సమావేశానికి పెద్ద సంఖ్యలో ఎస్టీలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

నీటి విషయంలో రాజకీయాలా..?

-పరిటాల కుటుంబం వాటికి దూరం
-మాజీ మంత్రి పరిటాల సునీత హామీ

ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న పరిటాల సునీత

విశాలాంధ్ర బ్యూరో- అనంతపురం: నీటి విషయంలో రాజకీయాలు తగవని వైసీపీ నాయకులు మాత్రం నీటి విషయంలో పార్టీలు చూస్తున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చెన్నేకొత్తపల్లి మండలం ప్యాదిండి, చందమూరు, చిన్నపల్లి, హరియాన్ చెరువు గ్రామాల్లో పఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాలకు వెళ్లిన పరిటాల సునీతకు అడగడుగు ఘన స్వాగతం పలికారు. ఆమె ఇంటింటికీ వెళ్తూ బాబు సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు. అలాగే టీడీపీ హయంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఈ ఐదేళ్లలో ఎంతటి దారుణమైన పరిస్థితులు ఉన్నాయో ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ ప్యాదిండి గ్రామంలో ఒకప్పుడు పరిటాల రవి కాలనీ నిర్మించారని గుర్తు చేశారు. గ్రామంలో చిన్న అభివృద్ధి కూడా చేయలేదని ఒక్కరికి కూడా ఇంటిపట్టాలు ఇచ్చిన దాఖలాలు కూడా లేవన్నారు. అందుకే టీడీపీ అధికారంలోకి వచ్చాక ఇక్కడ ఇళ్లు లేని ప్రతి ఒక్కరికీ ఇళ్ల పట్టాలు ఇస్తామన్నారు. ఈ గ్రామంలో చాలా మందిని వైసీపీ నాయకులు తీవ్రంగా హింసించారని కేసులు పెట్టి.. స్టేషన్లలో కొట్టినా నాయ కులు ఎవరూ వెనక్కు తగ్గకుండా టీడీపీతోనే ఉన్నా రని వీరికి తగిన ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి లక్ష ఎక రాలకు నీరు ఇస్తామని చెప్పి అదే నీటిని అడ్డం పెట్టుకుని రాజకీ యాలు చేశాడని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మా తొలి ప్రాధాన్యత పేరూరు డ్యాంకు నీరందించడమేనని స్పష్టం చేశారు

టీడీపీ నాయకులకు బీఫామ్‌లు అందజేత

విశాలాంధ్ర-పెనుకొండ : సత్యసాయి జిల్లాకు సంబంధించిన ఎంపీ అభ్యర్థి బికే పార్థసారధికి, పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మకు, పుట్టపర్తి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డికి, హిందూపురం ఎమ్మెల్యే అభ్యర్థి నందమూరి బాలకృష్ణకు, మడకశిర ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎమ్మెస్ రాజుకు ఆదివారం తాడేపల్లి గూడెం లోని చంద్రబాబు నివాసం నందు ఎమ్మెల్యే అభ్యర్థులకు ఎంపీ అభ్యర్థులకు సమావేశం ఏర్పాటు చేసి బి ఫామ్ లను అందజేసి ఎన్నికలలో అనుసరించిన వ్యూహాల గురించి వారికి వివరిస్తూ విజ యంతో తిరిగి రావాలని ఆశీర్వదించినట్లు అభ్యర్థులు కూడా చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలియజే స్తూ చంద్రబాబు ఆశీర్వాదంతో బీఫాంలో అందుకున్నామని పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ తెలిపారు.

వైసీపీ బీ ఫామ్ అందుకున్న మంత్రి ఉషా శ్రీచరణ్ ....

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచిన బీసీ మహిళా, ఉన్నత విద్యావంతురాలు, కే.వి.ఉషా శ్రీ చరణ్‌కు వైసీపీ పార్టీ తరఫున సీఎం వైఎస్ జగనన్న ఆదేశాల మేరకు పెనుకొండ పట్టణంలోని మంత్రి నివాసంలో బీఫామ్ అందజేశారు. వైసీపీ నాయకుడు పృథ్విరెడ్డి నాయకులు పాల్గొన్నారు.

గోనుగుంట్లకు మద్దతుగా ప్రచారం

విశాలాంధ్ర-ధర్మవరం: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ (సూరి) ఇండిపెండెంట్ అభ్యర్థిగా నిలబడుతున్నాడని, వారు గతంలో చేసిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని మరోసారి ఎమ్మెల్యేగా అధిక మెజార్టీతో గెలిపించాలని పట్టణ అధ్యక్షుడు డిష్ రాజు ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం కొనసాగిస్తున్నారు. ధర్మవరం అర్బన్, రూరల్, తాడిమర్రి బత్తలపల్లి ముదిగుబ్బ మండల ప్రాంతాలలో కూడా తమదైన శైలిలో ప్రచారాన్ని హెూరాగా కొనసాగిస్తున్నారు. ధర్మారం పట్టణంలో అన్ని వార్డులలో ప్రచారాన్ని పూర్తి చేసిన తర్వాత, 20వ వార్డు పిఆర్టి వీధిలో ప్రచారం కొనసాగిస్తూ పెద్దలను మహిళలను కలుస్తూ గోనుగుంట సూర్యనారాయణ చేస్తున్న అభివృద్ధి పనులను కరపత్రాల ద్వారా ప్రజలకు తెలియజేశారు. సూరి అన్న పోటీ చేస్తే మేమందరం తప్పక సహకరిస్తామన్న హామీలు కూడా రావడం జరుగుతోంది. స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చేసే అరాచకాలు, మోసాలు, దౌర్జన్యాలు వివరించారు. కేతిరెడ్డికి ముగింపు పలకాలి అంటే మరోసారి గోనుగుంట్ల సూర్యనారాయణను అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు. కార్యక్రమంలో అంబారపు శ్రీనివాసులు, వార్డు ఇన్చార్జులు, ఓలేటి మురళి, గ్యాస్ శీన, నారాయణ స్వామి యాదవ్, జగదీష్, గిరిధర్, నబి రసూల్, రాజారెడ్డి, పూజారి మల్లికార్జున, చిదంబరయ్య, రషీద్, బొట్టు శీన, జాస్తి ప్రకాశం, ఇమాంశాబ్ వంటి కొండ రాముపాల్గొన్నారు.

ప్రజలకు మంచి చేసే నాయకుని ఎన్నుకోండి..

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ..

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రజలకు మంచి చేసే నాయకుని ఎన్నుకోవాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఎస్బిఐ కాలనీ లో గల వైసీపీ కార్యాలయం లో పట్టణంలోని 38వ వార్డు ఇంచార్జ్ చాంద్ బాషా ఆధ్వర్యంలో 265 కుటుంబాలు, 41 వార్డు ఇంచార్జ్ కేశవరెడ్డి ఆధ్వర్యంలో 65 కుటుంబాలు టిడిపి నుంచి వైసీపీలోకి చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పార్టీ కండువా కప్పి ఘనంగా స్వాగతించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐదేళ్లలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసి చూపించాడని, ఆ ఘనత ఆయనకే దక్కిందన్నారు. నిధులు సమకూర్చి ధర్మవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపామన్నారు. అభివృద్ధిని ఓర్వలేక బురద చల్లడం మానుకోవాలన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి 1.60 కోట్ల మందికి లబ్ధిని చేకూర్చడం జరిగిందన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ శంషాద్ బేగం, పట్టణ అధ్యక్షుడు కోటిరెడ్డి బాలిరెడ్డి, వైసీపీ నాయకులు ఉడుముల రామచంద్ర, కత్తే పెద్దన్న, శ్రీనివాసులు వరలక్ష్మి పాల్గొన్నారు.

వృధాగా పోతున్న బుక్కపట్నం చెరువు నీరు....

విశాలాంధ్ర-కొత్తచెరువు : కొత్తచెరువులోని బుక్కపట్నం చెరువులో తూములు మూసి వేయకపోవడంతో అందులోని నీరు వృధాగా పోతున్నాయి. గత ఏడాది అక్టోబర్లో చెరువు కింద ఆయకట్టులో వరి పంటను రైతులు సాగు చేశారు. ఆ పంటలు పూర్తి కావడంతో నీటిని అలాగే వదిలివేయడంతో ఆ నీరు చెరువులో నుండి వృధాగా బయటకు పోతున్నాయి. చెరువులో ఉన్న నీరు అంతా వెళ్ళిపోతే బోర్లలో నీటి శాతం తగ్గి కొత్తచెరువులో తాగునీటి సమస్య ఏర్పడతాదని గ్రామస్తులు తెలిపారు. గత 15 రోజులుగా యధావిధిగా నీరు వృధాగా పోతున్నా కూడా రెవిన్యూ అధికారులు గానీ, ఇరిగేషన్ అధికారులు గానీ వీటి గురించి పట్టించుకున్న పాపను పోలేదు తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి ఈ తూములను వేసి నీటిని చెరువులో నిలుపుదల చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సమాజంలో మహిళలే ముందంజ

విశాలాంధ్ర-ధర్మవరం : నేడు సమాజంలో మహి ళలు ముందంజలో ఉన్నా రని కరస్పాండెంట్ డోలా పెద్దిరెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలోని శ్రీ సత్య కృపా మహిళా డిగ్రీ కళాశా లలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం డోలా పెద్దిరెడ్డి మాట్లాడుతూ మహిళల గొప్పతనాన్ని గురించి, ప్రేమను గురించి వివరించారు. సృష్టికి మారుపేరు మహిళలు, సమాజ సృష్టికి మూలం మహిళలే అని తెలిపారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాలలో మహిళలు ముందంజలో ఉంటూ స్ఫూర్తిగా నిలుస్తున్నారని తెలిపారు. కళాశాలలో అధ్యాపకులుగా మహిళలే ఎక్కువ ఉన్నందున వారందరినీ కరస్పాండెంట్ ఘన సన్మానం నిర్వహించారు. తదుపరి వ్యాసరచన పోటీలను నిర్వహించి, ప్రథమ, ద్వితీయ బహుమతులను అందజేశారు. శ్రీ నాగార్జున ఆంగ్ల మాధ్యమిక పాఠశాలలో ఘనంగా కిడ్స్ కాన్వా కేషన్ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల కరస్పాండెంట్ డోలా పెద్దిరెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల ఆంజనేయులు యాజమాన్య బృందం..క్రమశిక్షణతో కూడిన విద్యా విధానంతో పాటు నైతిక విలువలు కలిగి ఉండాలని తెలిపారు.

మైనార్టీల అభివృద్ధి టీడీపీతోనే ..

విశాలాంధ్ర-కదిరి: ముస్లిం మైనార్టీల అభివృద్ధి టీడీపీ పార్టీతోనే సాధ్యమని టీడీపీ రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి వాల్మీకి పవన్ కుమార్ రెడ్డి, బాహవుద్దీన్ అన్నారు. ఆదివారంపట్టణం లోని 15వార్డులో టీడీపీజనసేన బిజెపి కూటమి అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ కు మద్దతుగా వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. మైనార్టీలను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తూ వారి వెనుకబాటుకు జగన్ కారణమయ్యారన్నారు. అందుకే జగన్ మోహన్ రెడ్డి మైనార్టీ ద్రోహిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతారన్నారు. ఫీజు రియంబర్స్ మెంట్ ద్వారా ఎంతో మంది నిరుపేద మైనార్టీల పిల్లలు ఉన్నత చదువులు అభ్యసించి నేడు ఉన్నత స్థాయి ఉద్యోగాల్లో స్థిరపడ్డారన్నారు. టీడీపీ అధికారం ఉన్న సమయంలో ప్రవేశ పెట్టిన అనేక సంక్షేమ పథకాలను జగన్ రద్దు చేసారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, వార్డ్ ఇంచార్జ్ హైదర్ మహబూబ్ బాషా, ఫయాజ్, మాజీ కౌన్సిలర్ కే ఖాదర్ బాష బిజెపి జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కదిరిలో టీడీపీకి మరో బిగ్ షాక్

- టీడీపీని వీడి వైసీపీలో చేరుతున్న ముఖ్య నాయకులు

విశాలాంధ్ర-కదిరి: కదిరి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ నాయకత్వం పై నమ్మకంతో రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలను నెరవేర్చేందుకు నియోజకవర్గంలోని తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులందరూ ఆ పార్టీని వీడి వైసీపీ తీర్థం పుచ్చుకుం టున్నారు. ఆదివారం టిడిపి సీనియర్ నాయ కులు రెస్కో మాజీ చైర్మన్ వనం గంగిరెడ్డితో పాటు ఆయన కుమారుడు సాయి వర్ధన్ రెడ్డిలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చు కున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ కండువా వేసి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను 40 సంవత్సరాల నుంచి టిడిపిలో కొనసాగుతూ నేడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి కృషిచేస్తానని తెలిపారు. టిడిపిని వీడదానికి గల కారణాలు గ్రామంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరిస్తా నన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ మాట్లాడుతూ టీడీపీ ఎంపీ అభ్యర్థి బి.కే పార్థసారథి ముఖ్య అనుచరుడు, పార్టీ ఆవిర్భావం నుంచి టిడిపిలో కొనసాగుతున్న వనం గంగిరెడ్డి, ఆయన కుమారుడు సాయివర్ధన్‌రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్‌లో చేరడం చాలా సంతోషమన్నారు. రాబోయే ఎన్నికలలో తండ్రి కొడుకుల సహకారం వైసీపీకి ఎంతో అవసరమన్నారు. నిరుపేదల అభివృద్ధి జరగాలన్న సీఎం జగనన్న రెండవసారి ముఖ్యమంత్రి కావాలన్నారు.

సవితమ్మ నామినేషన్ విజయవంతం చేయండి ...

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ టీడీపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ నామినేషన్‌ను విజయవంతం చేయాలని పిలుపు పెనుకొండ మండలంలోని టీడీపీ జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో పార్టీ కార్యాలయంలో మండల సమావేశం నిర్వహించి పెనుకొండ మండలంలోని నాయకులతో ఆదివారం టిడిపి నియోజకవర్గ కార్యాలయం నందు పెనుకొండ మండల పార్టీ సమావేశం జరిగింది సమావేశంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ 24వ తేదీన నామినేషన్ దాఖలు చేయనున్న సందర్భంగా గ్రామాలవారిగా భారీగా జనసమీకరణపై పెనుకొండ మండలంలోని గ్రామాల వారీగా చర్చించడమైనది, పెనుకొండ రామభద్రాలయం సమీపాన గల భోగసంద్రం చెరువు రోడ్‌కు అందరూ చేరుకొని అక్కడ నుంచి కోటలోపల మెయిన్ రోడ్ గుండా అంబేద్కర్ సర్కిల్ వరకు భారీ జన సమీకరణ తో ర్యాలీ అనంతరం సవితమ్మ నామినేషన్ వేస్తారన్నారు.

టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రఘురాం కృష్ణంరాజును కలిసిన ధర్మవరం మాజీ కౌన్సిలర్ దంపతులు

విశాలాంధ్ర-ధర్మవరం: పశ్చిమగోదావరి మాజీ ఎంపీ, ప్రస్తుత ఉండి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రఘురాం కృష్ణంరాజును శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం మాజీ కౌన్సిలర్ కోటం సుశీల, భర్త కోటం ఆనంద్ మర్యాదపూర్వకంగా కలిశారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా బి ఫారం తీసుకున్న శుభ సందర్భంగా వారు శుభాకాంక్షలు తెలియజేశారు. రఘురాం కృష్ణంరాజు మాట్లాడుతూ ధర్మవరంలో ఉమ్మడి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. దంపతులు మాట్లాడుతూ సత్యకుమార్ యాదవ్ ప్రచారాన్ని మరింత కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.

బీజేపీ తీర్థం పుచ్చుకున్న కాంగ్రెస్ మండల కన్వీనర్

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల మండలంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు జిఎం. శేఖర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల కన్వీనం బోయ లక్ష్మీ నారాయణ ఆ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరారు, ఆయనతో పాటు కమ్మవారిపల్లి కళ్యాణ్ కుమార్ 100 మంది యువకులు బిజెపిలో చేరారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమం పరిపాలనకు ఆకర్షితులం కావడంతో పాటు జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ నాయకత్వంలో పనిచేయాలని నిర్ణయించుకుని ఆదివారం ఆయన సమక్షంలో పార్టీలో చేరానని తెలిపారు, పార్టీ బలోపేతానికి నా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు కార్యక్రమంలో మండలాధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి అసెంబ్లీ కన్వీనర్ మేదర శ్రీనివాసులు, శంకర్‌రెడ్డి, కచర్ల హరీష్, చలం, ముంతాజమ్మ, రామాంజనమ్మ, నాగలక్ష్మి నాగరత్న, ముద్దుకృష్ణ పాల్గొన్నారు.

ప్రైవేట్ ఉద్యోగి ఆత్మహత్య..

విచారణ చేపట్టిన పోలీసులు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని గిర్రాజు కాలనీలో గల ఉస్మాన్ అనే ప్రైవేట్ ఉద్యోగి (25) ఇంట్లోనే ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. స్థానికులు, కుటుంబ సభ్యులు టూ టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. మృతుడు ఉస్మాన్ పట్టణంలోని బజాజ్ ఫైనాన్స్‌లో ఉద్యోగం చేసేవారు. ఇటీవలే ఉద్యోగం నుంచి తొలగించడం జరిగింది. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని టూటౌన్ సీఐ అశోక్ కుమార్ తెలిపారు. సూసైడ్ చేసుకున్న ఉస్మాన్పై విచారణ పలుకోనాల్లో దర్యాప్తు తెలిపారు. మృతునికి భార్య శంషాద్‌తో పాటు ఒక కుమారుడు కూడా కలడు. భార్య, కుటుంబీకులు ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేయడం జరిగిందని సీఐ తెలిపారు

పొలిమేర పెద్దమ్మకు విశేష పూజలు

- ఆలయ నిర్మాణం మూడేళ్లు పూర్తి కావడంతో ఉత్సవాలు

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని మారుతీ నగర్‌లో వెలసిన పొలిమేర పెద్దమ్మ గుడి అమ్మవారికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం నిర్మించి మూడు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వివిధ వేడుకలను భక్తాదులు, పూజారి పెద్దన్న ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. డప్పు వాయిద్యాలతో, భక్తులు నాట్యాలతో ఈ వేడుకలు ఎంతో వైభవాన్ని చేకూర్చాయి. ఆలయంతో పాటు ఆవరణమంతా చక్కటి అలంకరణ గావించి, భక్తిభావాన్ని పెంపొందించే విధంగా పండుగ వేడుకలాగా జరిగాయి. అమ్మవారిని తమలపాకులతో, వివిధ పూలతో కూడిన పూలమాలలు, వేపాకు మాల, నిమ్మకాయలతో చక్కటి అలంకరణ, వివిధ పంచలోహాలతో కూడిన ఆభరణాలు, భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. అమ్మవారికి దేవరతో పాటు బోనాల కార్యక్రమం కూడా అంగరంగ వైభవంగా భక్తులు నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో చందమూరి నారాయణరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కాశీ విశ్వనాథ్, నాగన్న, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మే ఒకటి నుండి ఉచిత వేసవి బడి

నిర్వాహకులు కె.సాయికళ, కె.మాళప్ప

విశాలాంధ్ర-హిందూపురం : స్థానిక పట్టణంలోని త్యాగ రాజనగర్‌లో గల మార్గదర్శి విద్యా నికేతన్ పాఠశాలలో మే ఒకటి నుండి జూన్ ఒకటి వరకు ఉచిత వేసవిబడి నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కె.సాయికళ, కె.మాళప్ప దంపతులు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వస్తురూపేణా దాతలు అందించు సాయంతో 26 సంవత్సరాల నుండి ఉచిత వేసవి బడులు నిర్వహిస్తున్నామని అన్నారు. నిరక్షరాస్యత తగ్గించి, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే ధ్యేయంగా 1999 ఏడాది నుంచి మురికి వాడల పిల్లల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వారన్నారు. కరాటే, కంప్యూటర్, యోగ, క్రీడలు, సంగీతం, నృత్యాలు, చిత్రలేఖనం తదితర అంశాలపై శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. 6 నుండి 14 సంవత్సరాలు పట్టణ, గ్రామీణ ప్రాం తాల చిన్నారులు సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరిన్ని వివరాలకు సెల్ 9441144630 నిర్వాహకులు కె.సాయి కళ, కె.మాళప్ప వారిని సంప్రదిం చాలని తెలిపారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 22, ఏప్రిల్ 2024

జేఎన్టీయూలో తెలుగు భాష కనుమరుగు..

-ఆంగ్లంపై మక్కువ చూపుతున్న ఆచార్యులు..

- జాతీయ విద్యా విధానం అమలు అయ్యేనా..!

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ : తెలుగు భాష తీయదనం.. తెలుగు జాతి గొప్పతనం తెలుసుకున్న వారికే తెలుగు ఒక మూలధనం .. రాసిన రచనలు నేటికీ స్ఫూర్తిగా, మార్గనిర్దేశంగా నిలుస్తాయి కానీ.. జవహార్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం నూతన పరిపాలన భవనంలో ఆంగ్ల భాష బోర్డులు కనిపిస్తాయి తప్ప.. తెలుగు భాష బోర్డులు కనుమరుగు అయ్యాయి. ఉన్నత విద్యను అభ్యసించి.. విద్యార్థుల ప్రగతికి నిరంతరం చేయూతను ఇచ్చే వీసి, రెక్టర్, రిజిస్ట్రారు కార్యాలయాలు, పరిపాలన కార్యాలయాలు, అధికారుల పేర్లు సైతం ఆంగ్లంలోనే బోర్డులు కనిపిస్తాయి. ఆంగ్ల మక్కువ ఎంతుందో ఆంగ్ల బోర్డులే నిదర్శనంగా నిలవడంతో పాటు అమ్మ భాషను మరిచిన ఘనత జేఎన్టీయూ అధికారులకే దక్కుతుంది. విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసించే తల్లిదండ్రులు , స్థానిక ప్రజలకు మాతృభాష లేకపోవడంతో ఏ అధికారి కార్యాలయం ఎక్కడుందో తెలియక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న తరుణం నెలకొన్నది. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో విశ్వవిద్యాలయాలు, కార్యాలయ పేర్లు భాషపై వారికి ఉన్న ప్రేమ హృదయాలు స్పష్టం అవుతుంది. ఆంగ్లంపై పట్టు ఉంటేనే భవితకు భవిష్యత్ అన్న రీతిలో ఉండటం ఆచార్యుల సైతం ఆంగ్ల భాష మక్కువ చూపడం సమాజ నిర్మాణానికి స్ఫూర్తిగా దిక్సూచిగా ఉండవలసిన వారే వారి పేర్లు తెలుగులో పెట్టుకోవాలంటేనే సంకోచం, నిర్లక్ష్య వైఖరి అనుసరిస్తూ ఉండటం తెలుగును హరించి వేస్తూ ఉన్నట్టుగా ఉంది. కళ్ళు ఉంటేనే కళ్ళజోడు పెట్టుకోగలను.. తెలుగు భాష కళ్ళు వంటివి.. కళ్ళు లేకుండా కళ్ళజోడు పెట్టుకోవడం సుసాధ్యం.. కానీ సాధ్యం అన్నట్టుగా విశ్వవిద్యాలయ తీరు ఉంది.

నూతన జాతీయ విద్యా విధానం అమలు అయ్యేనా... నూతన జాతీయ విద్యా విధానం 2020 ఐదవ తరగతి నుండి ఉన్నత విద్య,ఇంజనీరింగ్, మెడిసిన్, మొదలగు పరిశోదాత్మక అధ్యయనం,ఉపాధి కల్పన మాతృభాష, స్థానిక భాష లో ప్రపంచవ్యాప్తంగా ఉన్న పోటీని సైతం ఎదుర్కొనే విద్యా విధానం రూపకల్పన చేశారు. స్థానిక భాషల్లోనే కోర్సులను సైతం డీమ్డ్ యూనివర్సిటీ, సెంట్రల్ యూనివర్సిటీ, స్వతంత్ర సంస్థలకు సైతం యుజిసి ప్రవేశ పెట్టిన తరుణంలో జేఎన్టీయూ విశ్వవిద్యాలయంలో తెలుగు భాషను ప్రవేశపెడతారా అన్న సందేహాలు.. మొదలవుతున్నాయి. ప్రపంచమే కొగ్రామంగా సాంకేతిక నూతన వరవడితో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్న జేఎన్టీయూ.. మాతృభాష కనుమరుగు అవుతున్న తరణం.. బాధాకరంగా నిలుస్తూ ఉందని తెలుగు భాష కవులు పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాలు మాతృభాష సంరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుకు పటిష్టమైన చర్యలను చేపట్టాలని కోరుతున్నారు.

వైసీపీతోనే వడ్డేర్లు అభివృద్ధి

-వడ్డెర్లను మోసం చేసిన చంద్రబాబు

- సమావేశంలో వడ్డెర సంఘం నాయకులు

విశాలాంధ్ర-గోరంట్ల : వైసీపీ పార్టీతోనే వడ్డేర్లు అభివృద్ధి సాధ్యమని వడ్డెర కులస్తులను గుర్తించిన వైఎస్ఆర్ పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి వడ్డెర కులానికి గతంలో రెండు ఎమ్మెల్యే సీట్లు ఇచ్చారని ప్రస్తుతం వైఎస్ఆర్ పార్టీ నుంచి ఇద్దరు వడ్డెర కులస్తులు ఎమ్మెల్సీలుగా అవకాశం కల్పించిన ఘనత జగన్మోహన్‌రెడ్డి దక్కుతుందని వడ్డెర సంఘం నాయకులు వైసీపీ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. చంద్రబాబు హయాంలో వడ్డెర్లకు ఎలాంటి అభివృద్ధి జరగలేదని ప్రస్తుతం కూడా వడ్డెర్లకు కనీసం ఎమ్మెల్యే ఎంపీ సీట్లు కేటాయించకుండా అన్యాయం చేశారని ఆరోపించారు, అలాగే రాష్ట్రంలో వైఎస్ఆర్ ప్రభుత్వం హయాంలో 4 మునిసిపాలిటీ చెర్మెన్లు ఇచ్చారని అలాగే ప్రసిద్ధ పుణ్య క్షేత్రం కదిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం చైర్మన్ పదవి వడ్డెర కులానికి ఇచ్చారని అలాగే అనేక చోట్ల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీపీలు ఇచ్చారని దీంతో పాటు అనేక రాజకీయ పదవులు ఇచ్చిన ఘనత వైఎస్ఆర్ పార్టీకి జగన్మోహన్ రెడ్డి దక్కుతుందని వడ్డెర సంఘం నాయకులు పేర్కొన్నారు, ఆదివారం స్థానిక వైసీపీ కార్యాలయంలో వడ్డెర సంఘం నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వడ్డే అంజినప్ప ఎంపిటిసి సభ్యులు వడ్డే సోము శేఖర్ వార్డు సభ్యులు రామకృష్ణ వెంకట్ గోవింద్ వెంకటేష్ రామంజి శ్రీనప్ప డీలర్ సుధాకర్ కాలేకుంటపల్లి వెంకటేష్ తదితరులు మాట్లాడుతూ టీడీపీ 40 ఏళ్ళు చరిత్రలో వడ్డెర కులస్తులకు ఒక్క ఎమ్మెల్యే సీటు కానీ ఎమ్మెల్సీ కానీ ఇచ్చారా అంటూ వడ్డెర సంఘం నాయకులు తెలుగుదేశం పార్టీని ప్రశ్నించారు కనీసం ఒక్క మునిసిపాల్ ఛైర్మన్‌పదవి అయిన ఇచ్చారా అంటూ నిలదీశారు, గోరంట్ల ప్రాంతంతో సంబంధం లేని ఇక్కడ ఓటు హక్కు లేని వడ్డెర సంఘం పేరుతో టీడీపీ తొత్తులు వడ్డెర కులాన్ని తాకట్టు పెట్టి వారి పబ్బం గడుపుకోవడానికి గోరంట్ల వడ్డెర ఆత్మీయ సమావేశం పేరుతో తెలుగుదేశం సమావేశం పెడితే మేము ఆ సమావేశాన్ని అడ్డుకుంటామని వడ్డెర సంఘం నాయకులు హెచ్చరించారు,

27న ఉచిత కథన కార్యక్రమం

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్త చెరువులోనే హజరత్ మస్తాన్ వలి దర్గా నందు ఈనెల 27వ తేదీ ముస్లిం బాలురలకు జామియా మసీదు ఆధ్వర్యంలో ఉచిత కథన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని దర్గా కమిటీ మేనేజర్ ఆతావుర్ రహిమాన్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ముస్లిం సోదరులు, చిన్నారుల పేర్లని 24వ తేదీ నుండి 27వ తేదీ వరకు దర్గా కాంప్లెక్స్ లో అరటికాయల సత్తార్ సాబ్, నూరుల్లా ఫుట్వేర్, టీచర్ కుళ్లాయప్ప, వీరి షాపుల వద్ద పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. నమోదు చేసుకున్న బాలురులకు 27వ తేదీ శనివారం కథన కార్యక్రమం ఉంటుందన్నారు. వారికి మందులు వస్తువులు ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు.

రోడ్లు వేయాలనే ఆలోచన వైసీపీ ప్రభుత్వానికి లేదు..

- రవికుమార్ రెడ్డి ...

విశాలాంధ్ర-యాడికి : ప్రతి ఇంటికీ తెలుగుదేశం ప్రవేశ పెట్టబోయే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ యాడికి మండలం రాయలచెరువు నుంచి దైవాలమడుగు వరకు రోడ్డు వేసే ఉద్దేశ్యం వైసీపీ ప్రభుత్వంకి లేదని, ఎమ్మెల్యే ఓటు అడగాలంటే ప్రజలు రోడ్డు అడుగుతారు అనే దానితో మాత్రమే మొదలు పెట్టారని, 5సంవత్సరాలు కాలయాపన చేసి ఎలక్షన్ కోడ్ వచ్చే ముందు ప్రారంభించారని అది పూర్తి కాదని నత్తనడకన పనులు చేయిస్తున్నారని, వైసీపీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే రోడ్డు పూర్తి చేసి ఓటు అడగాలి అని,మా ప్రభుత్వం రాగానే నెలరోజుల్లో పూర్తి చేస్తామని క్లస్టర్ ఇంచార్జి జిల్లా రైతు సంఘము ఉపాధ్యక్షులు రవికుమార్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో చందన సర్పంచ్ తనయుడు రామాంజనేయులు, చలమా రెడ్డి, కడితం శ్రీనివాసరెడ్డి అనిలినేని సత్య, నిదానడ రామకృష్ణ, నాగరాజు, లక్ష్మీనారాయణ, చిన్నోడు, అశోక్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, భాస్కర్, రంగనాయకులు, జైపాల్ నాయుడు, నరేష్, రాజేష్, కిరణ్, హసేన్, బబ్లు, సాయి, చంద్రశేఖర్, రాము, లోకేష్, కంబగిరి సాయి, సుబ్బారెడ్డి, రాజా, రవి, గోపాల్, ఆది, చిట్టెప్ప, రాంబాబు, ఈశ్వరయ్య, రంగా, అశోక్ నాయుడు, యశ్వంత్, షణ్ముఖ, విక్రమ్, నాగరాజు, ప్రసాదు, శివ, చిన్న తిరుపాలు, చిన్నమయ్య, నాగరాజు, పరమేశ్వర్‌రెడ్డి, మణిధర్ రెడ్డి, మణికంఠ, దివాకర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మనోహర్ రెడ్డి, వెంకీ, బాలకృష్ణ, రమణ, రాజు, సుబ్బారెడ్డి, రాజారెడ్డి, చంద్ర, ఓబులేసు, గోపాలు, రంగా తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ కార్యక్రమానికి తరలిరండి

విశాలాంధ్ర-పరిగి: పెనుగొండ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ ఈనెల 25వ తేదీన నామినేషన్ వేయబోతున్న సందర్భంగా మండలం నుండి కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పెనుగొండ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ భర్త చరణ్ పిలుపునిచ్చారు. ఆదివారం పరిగి మండలంలో మంత్రి ఉషశ్రీ భర్త చరణ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25వ తేదీన ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉషశ్రీ నామినేషన్ వేయిచున్న సందర్భంగా మండల పరిధిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అనంతరం మండల పరిధిలోని బిందునగర్‌కు చెందిన పలువురు వైసీపీ నాయకుడు మారుతిరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి మంత్రి ఉషశ్రీ భర్త చరణ్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

తెలుగుదేశం పార్టీని గెలిపించండి....

విశాలాంధ్ర-తాడిపత్రి: మండలంలోని చుక్కలూరు గ్రామంలో ఆదివారం జగ్గీ బ్రదర్స్ ఇచ్చిన విందుకు మున్సిపల్ చైర్మన్ జెసి. ప్రభాకర్ రెడ్డి హాజరై విందులో పాల్గొన్న ప్రతిఒక్కరిని ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడిపత్రి పట్టణ, మండల, నియోజక వర్గం ప్రజలు జెసి. కుటుంబాన్ని గత 40 సంవత్సరాల నుండి రాజకీ యంగా ఆదరించారు ప్రజలకు తాము ఎల్లప్పుడు రుణపడి ఉన్నామన్నారు. నియోజక వర్గంలోని ప్రతి మండలంలో, పట్టణంలో తాగు, సాగునీరు సమస్య ఎక్కువగా ఉన్నది. దీన్ని అధిగమించడానికి తాము అధికారంలోకి వచ్చిన వెంటనే శాశ్వత పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ అమలుచేస్తున్న సూపర్ 6 పథకాలైన మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, మహిళలకు సంవత్సరానికి ఉచితంగా మూడు వంటగ్యాస్ సిలిండర్లు అందజేస్తామన్నారు. కుటుంబంలో చదువుకుంటున్న ముగ్గురు పిల్లలకు ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు అందజేస్తామన్నారు. వృద్ధులకు, వితంతువులకు 4వేలు పెన్షన్ అందజేస్తామన్నారు. దివ్యాంగులకు 6వేలు పెన్షన్ అందిస్తామన్నారు. రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి, తనయుడు జెసి. అస్మిత్ రెడ్డికి ఓటు వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

నేడు వైసీపీ అభ్యర్థిగా నామినేషన్ వేయనున్న విశ్వేశ్వరరెడ్డి ....

భారీగా తరలిరావాలి.. వైసీసీ నాయకులు

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ నియోజకవర్గం వైసీపీ పార్టీ అభ్యర్థిగా వై.విశ్వేశ్వరరెడ్డి సోమవారం నామినేషన్ను దాఖలు వేయనున్నారు ఈ నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. వై.విశ్వేశ్వర్ రెడ్డి 2004లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో సిపిఎం పార్టీ తరపున, 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున 2014 సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ పార్టీ, 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రెండోసారి వైసీపీ పార్టీ తరఫున 2024లో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో మూడోసారి వైసీపీ పార్టీ తరపున నామినేషన్లను వేయనున్నారు.

అగలూరప్పస్వామి దేవరలో మాలగుండ్ల శంకర నారాయణ

విశాలాంధ్ర-శింగనమల : శింగనమల నియోజకవర్గం బుక్కరాయ సముద్రం మండలం చెన్నంపల్లి గ్రామంలో శ్రీ అగలూరప్ప స్వామి దేవర కార్యక్రమంలో అనంతపురం వైసీపీ పార్టీ ఎంపీ అభ్యర్థి మాలగుండ్ల శంకర నారాయణ, కురువ సంఘం జిల్లా అధ్యక్షులు రాజ హంస శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించి విందు కార్యక్రమంలో పాల్గొని, అనంతరం శ్రీ అగలూరప్ప స్వామి ఉరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో చెన్నంపల్లి రాజశేఖర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కురుబ సంఘం నాయకులు రాగే పరుశురామ్,బండి శీనా,ముక్కర ఆది, ఆరవేటి నారాయణ స్వామి, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి ప్రశాంతంగా ఉండాలంటే టీడీపీ అభ్యర్థి పల్లె సింధూరను ఆశీర్వదించండి

మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

విశాలాంధ్ర-ఓడిసి రూరల్ : రాష్ట్రంలో దుర్మార్గమైన పాలన సాగుతోందని, ఈ ఎన్నికల్లో వైసీపీ పాలనకు అంతం పలకాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం టిడిపి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డికి మద్దతుగా ఓడి చెరువు మండలం మిట్ట పల్లి పంచాయతీలోని గ్రామాల్లో మాజీ మంత్రి పల్లె ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ మంత్రికి మిట్టపల్లి పంచాయతీ ప్రజలు నీరాజనాల పలికి పోలో వర్షం కురిపిస్తూ బాణాసంచా పేల్చి అపూర్వ స్వాగతం పలికారు. టిడిపి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం తో పాటు గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఆయన పేర్కొన్నారు టిడిపి తీసుకొచ్చిన మినీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలు పేదలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. చదువుకునే విద్యార్థి తల్లి ఖాతాలోకి ఏటా రూ.15వేలు చొప్పున అందజేస్తామని చెప్పారు. 50 సంవత్సరాలు నిండిన బీసీ వర్గాలకు ప్రతినెలా రూ.4 వేల పెన్షన్ మంజూరు చేస్తా మన్నారు నిరుద్యోగ యువతీ యువకులకు ప్రతినెలా 3000 చొప్పున ఏటా 36 వేల భృతి మంజూరు చేస్తామన్నారు. ప్రతి పేదవాడి ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచితంగా అందజేస్తామన్నారు 18 సంవత్సరాలు కలిగి ఉండి 59 సంవత్సరాలు నిండిన మహిళలకు ఏటా 18 వేలు ఆడబిడ్డ నిధి అందజేస్తామన్నారు. అంతేకాకుండా అన్నదాతను ఆదుకునేందుకు అర్హులైన రైతులకు పంట పెట్టుబడి సాయం కింద ఏటా రూ. 20 వేల మంజూరు చేసి ఆదుకుంటామన్నారు. ఇలాంటి పథకాలు దేశంలో ఎక్కడ లేవన్నారు. ఆంధ్రప్రదేశ్లో ఈ ఐదేళ్లలో ప్రజలు అనేక కష్టాలు అనుభవించారని, ఇవన్నీ పోవాలంటే టిడిపి సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో పుట్టపర్తి నియోజకవర్గం టీడీపీ ఉమ్మడి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి హిందూపురం పార్లమెంటు టీడీపీ ఉమ్మడి అభ్యర్థి పార్థసారథిని అత్యధిక మెజార్టీతో గెలిపించి రాష్ట్ర అభివృద్ధికి ప్రజలు తోడ్పాటు అందించాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రూముగా టీడీపీ సీనియర్ నాయకుడు లాయర్ రాజశేఖర్ లాయర్ న్యాయవాదులు వీరనారాయణ, వెంకటేష్, ఓడి చెరువు మండల టిడిపి కన్వీనర్ జయచంద్ర, మాజీ జెడ్పిటిసి పిట్ట ఓబుల్ రెడ్డి, పీట్ల సుధాకర, కంచి సురేష్, డాక్టర్ జాకీర్ హుస్సేన్ డాక్టర్ మస్తానమ్మ, పాలమ్మ, భాగ్యమ్మ, జ్యోతి నాగరాజు పాటు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు , కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

భార్య గొడవ పడి పుట్టింటికి పోయిందని వ్యక్తి ఆత్మహత్య ..

విశాలాంధ్ర-డి.హీరేహాళ్ : మండలంలోని ఓబుళీపురం గ్రామానికి చెందిన చెందిన ప్రకాష్(38) ఆదివారం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసు కున్నట్లు డి.హీరేహాళ్ ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి తెలిపిన వివరాలు ప్రకాష్ అతిగా మద్యం తాగి గొడవ పడుతూ, కొడుతున్నాడని, ఇంటికి దూరంగా ఉంటే మారతాడనే ఉద్దేశంతో భార్య మల్లమ్మ శనివారం పుట్టింటికి వెళ్లిపోయింది. అయితే ప్రకాష్ తన భార్యను ఇంటికి తీసుకు రావడానికి వెళ్లగా ఆమె రానని చెప్పడంతో, ప్రకాష్ తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో సీలింగ్ రాడ్‌కు నవారుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రకాష్ టీ బంకు పెట్టుకొని జీవనం సాగిస్తున్నాడు. భార్య మల్లమ్మ, ఒక కొడుకు, కూతురు ఉన్నారు. మృతుని భార్య మల్లమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

పలు శుభ కార్యక్రమాలకు హాజరైన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-యాడికి : పప్పూరు మండలం వెంగంపేట గ్రామంలో యాంకర్ సురేష్ వివాహానికి మరియు చింతలయాపల్లి గ్రామంలో పేరం చంద్రశేఖర్ రెడ్డి కుమారుడు నీహిత్ రెడ్డి, కుమార్తె గీతాంజలి కేశఖండనకి, శ్రీ కంభగిరి స్వామి సన్నిధిలో ఉప్పలపాడు గ్రామం మిద్దె కంభగిరి స్వామి కుమారుడు కృశాంత్ కేశఖండన కార్యక్రమంకి అదేవిధంగా యాడికి వార్డ్ సభ్యురాలు కోడి సావిత్రి గారి కుమారుడు కోడి చలపతి గుత్తి బాటసుంకులమ్మ యందు ఏర్పాటు చేసిన విందుకు ప్రత్యేక ఆహ్వానం మేరకు హాజరైన మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్. హాజరై ఆశీర్వదించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు జేసీ నారాయణ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు అవుకు నాగరాజు, కోటి వెంకటరాముడు, మండల ప్రధాన కార్యదర్శి కోట చౌదరి, కాయపాటి ప్రసాద్, చిట్టెం రెడ్డి బాలరెడ్డి, పొంతల కిట్టయ్య, దూద్ వలి పాల్గొన్నారు.

వైసీపీ విస్తృత ప్రచారం ....

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ నగర పంచాయతీలో 18వ వార్డు నందు ఆదివారం నగర పంచాయతీ చైర్మన్ ఉమర్ ఫరూక్ ఆధ్వర్యంలో 18వ వార్డు కౌన్సిలర్ వైశాలి జయశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని దీవించాలని సంక్షేమ సారధిని ఆశీర్వదించండి అంటూ ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని పెనుగొండ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ గెలిపించాలని కోరుతూ గడపగడపకు ప్రచారం నిర్వహించారు.

జనసేన పార్టీలోకి చేరిక...

విశాలాంధ్ర-పుట్టపర్తి : జనసేన పార్టీ సిద్ధాంతాలనుంచి పార్టీలోకి చేస్తున్నట్లు బీసీ నాయకుడు ద్రోణ వెంకటేష్ ఆదివారం జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ స్వగృహంలో కండువా వేసి ఆహ్వానించారు. వెంకటేష్ మాట్లాడుతూ అనంత పురం జిల్లా జనసేన పార్టీకి బీసీ వైసీపీ పార్టీలో ఉంటూ గత నాలుగు సంవత్సరాలుగా పార్టీకి దూరంగా ఉన్నానన్నారు. వైసిపి పార్టీ సిద్ధాంతాలు నచ్చక దూరంగా ఉన్నానన్నారు. నేను వడ్డెర కులానికి చెందిన వాడిన, హిందూపురం పార్లమెంట్ నియోజక వర్గంలో వడ్డెర్ల ఎక్కువగా ఉన్నారన్నారు. 1999 ఎన్నికల్లో పుట్టపర్తి (గోరంట్ల) నియోజక వర్గం నుండి అన్నా తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేశానని, తదనంతరం తెలుగుదేశం పార్టీ ధర్మవరం పట్టణ అధ్యక్షులుగా కూడా పని చేశానన్నారు. మాజీ తెలుగు యువత అనంతపురం జిల్లా ఉపాధ్యక్షుడిగా, హిందూపురం నియోజకవర్గ తెలుగుదేశం యూత్ ఇంచార్జిగా పనిచేశానని, వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శిగా పని చేసి.. వైసీపీ పార్టీ సిద్ధాంతాలు నచ్చక రాజీనామా చేశానన్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాల నుంచి పార్టీలకు చేరానని, పార్టీ కోసం కష్టపడి పని చేస్తానని, పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు.

ప్రైవేట్ ఉద్యోగి ఆత్మహత్య..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని గిర్రాజు కాలనీలో గల ఉస్మాన్ అనే ప్రైవేట్ ఉద్యోగి (25) ఇంట్లోనే ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. స్థానికులు, కుటుంబ సభ్యులు టూ టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. మృతుడు ఉస్మాన్ పట్టణంలోని బజాజ్ ఫైనాన్స్‌లో ఉద్యోగం చేసేవారు. ఇటీవలే ఉద్యోగం నుంచి తొలగించడం జరిగింది. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని టూటౌన్ సీఐ అశోక్‌కుమార్ తెలిపారు. సూసైడ్ చేసుకున్న ఉస్మాన్పై విచారణ పలు కోణాల్లో దర్యాప్తు తెలిపారు. మృతుడికి భార్య శంషాద్‌తో పాటు ఒక కుమారుడు కూడా ఉన్నారు. భార్య, కుటుంబీకులు ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేశామని సీఐ తెలిపారు

కమలం గుర్తుకు ఓటెయ్యండి..

- అభివృద్ధి చేసి చూపిస్తా.. ఉమ్మడి

- ఎమ్మెల్యే అభ్యర్థి సత్యకుమార్‌యాదవ్

విశాలాంధ్ర-తాడిమర్రి: బీజేపీ, జనసేన, టీడీపీ ఉమ్మడి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ అను నాకు కమలం గుర్తుకే ఓటు వేస్తే, అభివృద్ధిని చేసి చూపిస్తానని ధర్మవరం నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.మండల పరిధిలోని నరసింహంపల్లి, నిడిగల్లు, పుల్లంపల్లి, పూల ఓబయ బల్లి, భీమరాయనపేట, పిన్నదరి, ఏకపాదం పల్లి గ్రామాలలో బీజేపీ అభ్యర్థి సత్తి కుమార్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సత్యకుమార్‌కు గ్రామాలలో మహిళలు మంగళహారతులతో స్వాగతాలు పలికారు. ఒక్కసారి బిజెపికి ఓటు వేసి ఆశీర్వదించండి ధర్మవరం అభివృద్ధి ఎలా ఉంటుందో నేను చూపిస్తానని తెలిపారు. గతంలో ఎవరూ చేయలేనంత విధంగా ధర్మవరాన్ని అభివృద్ధి పథంలో నడిపించగల శక్తి సామర్థ్యాలు నాకు ఉన్నాయని, టిడిపి, జనసేన,బిజెపి ఉమ్మడి అభ్యర్థుల జాబితా ప్రకారం నాకు బిజెపి తరఫున టికెట్ ఇచ్చినందుకు నా వంతుగా అహర్నిశలు పాటుపడతానని, ధర్మవరం అభివృద్ధికి కృషి చేస్తానని కావున మీరం దరూ నాకు సహకరించి, మీ సహాయ సహకారాలు, ఆశీస్సులు అందించి ఒక్కసారి బీజేపీకి ఓటు వేసి నాకు ఎమ్మెల్యే గా గెలిచే అవకాశం కల్పించాలని గ్రామ ప్రజలను పేరుపేరునా తెలియజేశారు. తాను కూడా అనంతరం జిల్లా వాసినేనని తప్పుడు ప్రచారాల నమ్మవద్దని, ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉండి, నియోజక ప్రజలకు సేవ చేసుకుంటానని తెలియ జేశారు. నేను ఎప్పటికీ మీ సత్యకుమార్ నే మీలో ఒక్కడినే గ్రామీణ ప్రాంతాలలో ఇంతటి స్పందన లభిస్తున్నందుకు నేను ఎంతో ఆనంద పడుతున్నానని ఈ ఆనంద రూపంలోనే నాకు ఓటు వేసి మీ వారితో వేయించి, నన్ను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

అలాగే సత్యకుమార్‌కు గ్రామాలలో మంగళ వాయిద్యాలతో, బాణసంచా పేలుస్తూ గజమాలతో బీజేపీ, జనసేన, టీడీపీ, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని, ఇంటింటా ప్రచార నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో. టీడీసీ మండల కన్వీనర్ కూచి రాము, తాడిమర్రి మండలం ఇన్చార్జి గోనుగుంట్ల విజయకుమార్, మాజీ కన్వీనర్లు ధనం జయ నాయుడు, కొణిదెల సాయికుమార్, కొణిదెల రాజ శేఖర్, మాజీ సర్పంచ్ విశ్వనాథ్, సర్పంచ్ గోను గుంట్ల భూషణ, తాడిమర్రి మండల వైశ్య యువ నాయకుడు హర్షవర్ధన్, మురళి గౌడ్, భాస్కర్ గౌడ్, చికెన్ సెంటర్ మోహన్ గౌడ్, చిల్ల కొండయ్య పల్లి సాంబశివ, పక్కిరెడ్డి, ముసుగు శ్రీనివాసులు, పథక మూరి జనార్దన్ నాయుడు, పిన్నదిరి పంచాయతీ కన్వీనర్లు రాజశేఖర్, హరీష్ కుమార్, బసినేని రమేష్ నాయుడు, కిరణ్‌కుమార్ నాయుడు, బాలాజీ నాయుడు, పాల డైరీ సదయ్య, గాలిపల్లి సూర్య ప్రకాష్ నాయుడు, మాజీ డీలర్ శంకరయ్య, తిరు పతి నాయుడు, మాజీ సర్పంచ్ కేశవనాయుడు, మాజీ ఎంపీటీసీ ఆకులేటి అశ్వత్, కునుకుంట్ల శ్రీనివాసరెడ్డి, ఎల్లప్ప, బద్రి పాల్గొన్నారు.